# జనరల్ స్టడీస్

## ఇండియన్ పాలిటీ

**1.** గ్రామ పంచాయతీలో స్థాయీ సంఘాల సంఖ్య ఎంత?

1) 7 2) 5 3) 8 4) స్థాయీ సంఘాలు లేవు

**2.** కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం గురించి తెలియజేసే ఆర్టికల్స్ ఏవి?

1) 243, 243(A) – 243(I) 2) 243, 243(A) – 243(L)

3) 243, 243(A) – 243(N) 4) 243, 243(A) – 243(O)

**3.** జతపరచండి.

| **ఆర్టికల్స్** | **సంబంధిత అంశం** |
|---|---|
| A) 243 (A) | 1) పంచాయతీల నిర్మాణం, ఎన్నికలు |
| B) 243 (C) | 2) గ్రామసభ |
| C) 243 (D) | 3) ఎస్సీ, ఎస్టీలకు పంచాయతీల్లో రిజర్వేషన్లు |
| D) 243 (D) (1) | 4) పంచాయతీలో రిజర్వేషన్లు |

1) A-2, B-1, C-3, D-4 2) A-2, B-4, C-1, D-3

3) A-2, B-3, C-4, D-1 4) A-2, B-1, C-4, D-3

**4.** స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% మహిళా రిజర్వేషన్లను అమలు చేసిన మొదటి రాష్ట్రం ఏది?

1) బిహార్ 2) హరియాణా 3) దిల్లీ 4) ఆంధ్రప్రదేశ్

**5.** **నిశ్చిత వాక్యం (A):** గ్రామ పంచాయతీలో ఓటర్లుగా నమోదైన వ్యక్తులందరూ గ్రామసభలో సభ్యులుగా ఉంటారు.

**హేతువు (R):** గ్రామసభకు అధ్యక్షుడిగా సర్పంచ్ వ్యవహరిస్తారు.

1) A, R రెండూ విడివిడిగా వాస్తవాలే, A కి R సరైన వివరణ.

2) A, R రెండూ విడివిడిగా వాస్తవాలే. కానీ, A కి R సరైన వివరణ కాదు.

3) A వాస్తవం, R అవాస్తవం.

4) A అవాస్తవం, R వాస్తవం.

**6.** కింది వాక్యాలను గమనించండి.

ఎ) పంచాయతీ అనేది గ్రామస్థాయిలో గ్రామ సంబంధ విషయాలపై చర్చావేదికగా వ్యవహరిస్తుంది.

బి) పంచాయతీలోని వార్డుల సంఖ్య 5కి తగ్గకుండా, 21కి మించకుండా ఉండాలి.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి రెండూ కాదు

**7.** గ్రామ సర్పంచ్‌ను ఎవరు ఎన్నుకుంటారు?

1) గ్రామంలోని మొత్తం జనాభా 2) గ్రామంలోని పురుషులు, స్త్రీలు

3) గ్రామంలోని ప్రత్యేక వర్గాలకు చెందిన ప్రజలు 4) గ్రామంలోని ఓటర్లు అందరూ

**8.** కిందివాటిలో సరికాని జత ఏది?

ఎ) అశోక్‌మెహతా కమిటీ – రెండంచెలు
బి) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ – న్యాయ పంచాయతీలు
సి) దంత్‌వాలా కమిటీ – జిల్లా ప్రణాళిక
డి) హనుమంతరావు కమిటీ – బ్లాక్ లెవల్ ప్రణాళిక

1) ఎ, బి  2) బి, సి  3) సి, డి  4) ఎ, డి

**9.** మండల పరిషత్ అధ్యక్షుడు ఏ విధంగా ఎన్నికవుతాడు?

1) ఓటర్ల ద్వారా ప్రత్యక్షంగా
2) మండల పరిషత్ సభ్యుల ద్వారా
3) మండలంలోని సర్పంచులందరి ద్వారా
4) మండల పరిషత్‌లో ఎన్నికైన సభ్యుల ద్వారా

**10.** స్థానిక సంస్థలకు సంబంధించిన మొదటి తీర్మానం ఏది?

1) రిప్పన్ తీర్మానం  2) మేయో తీర్మానం
3) వికేంద్రీకరణ కమిషన్  4) ఏదీకాదు

**11.** కింది వాక్యాల్లో సరికాని దాన్ని గుర్తించండి.

1) గ్రామసభలో ఆ గ్రామంలోని ప్రజలందరూ సభ్యులుగా ఉంటారు.
2) గ్రామ సర్పంచ్‌ను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు.
3) గ్రామ సర్పంచ్ పంచాయతీ, గ్రామసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు.
4) సర్పంచ్ తన రాజీనామా పత్రాన్ని జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారికి ఇస్తాడు.

**12.** 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అధికారాలను పూర్తిగా గ్రామీణ స్థానిక స్వపరిపాలనా సంస్థలకు అప్పగించిన రాష్ట్రాలు ఏవి?

1) కేరళ  2) కర్ణాటక
3) పశ్చిమ్ బంగ  4) కేరళ, పశ్చిమ్ బంగ

**13.** కింది వాక్యాల్లో సరైన దాన్ని గుర్తించండి.

1) గ్రామ పంచాయతీ కరణీయ విధులు – మంచినీటి సరఫరా, శ్మశానవాటికల నిర్మాణం
2) గ్రామ పంచాయతీ అకరణీయ విధులు – పార్కులు, రోడ్ల నిర్మాణం మొదలైనవి
3) మేజర్ పంచాయతీ వార్షిక ఆదాయం రూ. 60,000 కన్నా తక్కువ
4) పైవన్నీ సరైనవే

**14.** కిందివాటిలో జిల్లా పరిషత్ స్థాయి సంఘం కానిది ఏది?

1) వ్యవసాయ స్థాయి సంఘం  2) విద్యా, వైద్య స్థాయి సంఘం
3) విత్తం, ప్రణాళికల స్థాయి సంఘం  4) కార్మిక, పారిశుద్ధ్య స్థాయి సంఘం

**15.** మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేనివారు ఎవరు?

1) ఎన్నికైన సభ్యులు
2) కోఆప్ట్ అయిన సభ్యులు
3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు
4) ఆ మండలానికి చెందిన గ్రామపంచాయతీ సర్పంచులు

**16.** పంచాయతీరాజ్ సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపించాలని సిఫారసు చేసిన కమిటీ ఏది?

1) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ
2) అశోక్ మెహతా కమిటీ
3) నరసింహారావు కమిటీ
4) వెంగళరావు కమిటీ

**17.** మండల పరిషత్‌కు సంబంధించి...

ఎ) మండలానికి సంబంధించిన పరిపాలనా విభాగమే మండల పరిషత్

బి) మండల పరిషత్ కాలపరిమితి 5 సంవత్సరాలు

సి) ఎంపీటీసీ సభ్యులు చేతులెత్తే విధానం ద్వారా ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను ఎన్నుకుంటారు

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ, బి
2) బి, సి
3) ఎ, సి
4) ఎ, బి, సి

**18.** కిందివాటిలో దేన్ని స్థానిక సంస్థల 'మాగ్నా కార్టా'గా పిలుస్తారు?

1) 1870 లార్డ్ మేయో తీర్మానం
2) 1872 లార్డ్ రిప్పన్ తీర్మానం
3) 1833 చార్టర్ చట్టం
4) 1, 2

**19.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) పంచాయతీల కాలపరిమితిని ఆర్టికల్ 243 (D) తెలియజేస్తుంది.

బి) ఆర్టికల్ 243 (G) పంచాయతీ సభ్యుల అనర్హతలను తెలియజేస్తుంది.

సి) ఆర్టికల్ 243 (F) పంచాయతీ అధికారాలు, హక్కులు, బాధ్యతలను తెలియయజేస్తుంది.

పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?

1) ఎ, బి
2) బి, సి
3) ఎ, బి, సి
4) ఏదీకాదు

**20.** కింది రాష్ట్రాల్లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం దేనికి వర్తించదు?

1) మేఘాలయ
2) సిక్కిం
3) గోవా
4) హిమాచల్ ప్రదేశ్

**21.** పంచాయతీరాజ్ సంస్థల ఆధారంగా వికేంద్రీకరణ ప్రణాళికను సూచించింది ఎవరు?

1) బల్వంతరాయ్ మెహతా కమిటీ
2) మహలనోబిస్ కమిటీ
3) అశోక్ మోహతా కమిటీ
4) గాడ్గిల్ కమిటీ

**22.** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామసభను సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరిగా నిర్వహించాలి. అయితే అవి ఎప్పుడెప్పుడు నిర్వహించాల్సి ఉంటుంది?

1) ఏప్రిల్ 3, అక్టోబరు 14
2) ఏప్రిల్ 3, అక్టోబరు 3
3) ఏప్రిల్ 14, అక్టోబరు 3
4) ఏప్రిల్ 24, అక్టోబరు 3

**23.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) జిల్లాపరిషత్‌లో ఆ జిల్లాలోని అన్ని పంచాయతీ సమితుల అధ్యక్షులు, జిల్లా కలెక్టర్, అందరు ఎంపీ, ఎంఎల్ఏ, ఎంఎల్‌సీలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు.

బి) 1959 చట్టానికి 1963 లో చేసిన సవరణ ప్రకారం జిల్లా కలెక్టర్ జిల్లాపరిషత్ అధ్యక్షుడిగా పని చేయడానికి అనర్హుడు.

పై వాక్యాల్లో సరైనవి ఏవి?

1) ఎ మాత్రమే
2) బి మాత్రమే
3) ఎ, బి
4) ఏదీకాదు

www.eenadupratibha.net

**24.** జిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక ఏవిధంగా జరుగుతుంది?

1) నామినేటెడ్ 2) పరోక్షం 3) ప్రత్యక్షం 4) ఏదీకాదు

**25.** స్థానిక సంస్థల ప్రతినిధులను తొలగించే అధికారం ఎవరికి ఉంది?

1) డిప్యూటీ కలెక్టర్ 2) జాయింట్ కలెక్టర్ 3) జిల్లా కలెక్టర్ 4) గవర్నర్

**26.** ఆంధ్రప్రదేశ్‌లో నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

1) 1991 2) 1992 3) 1994 4) 1995

**27.** భారత రాజ్యాంగంలోని IX భాగం ప్రకారం ఏర్పాటైన ఒక రాష్ట్ర ఆర్థిక సంఘం కింది అంశాలపై గవర్నర్‌కు సిఫారసు చేస్తుంది.

ఎ) రాష్ట్రం విధించే పన్నుల ద్వారా సమకూరే నికర ఆదాయాన్ని రాష్ట్రం, పంచాయతీల మధ్య పంపిణీ చేయడం.

బి) రాష్ట్ర సంఘటిత నిధి నుంచి పంచాయతీలకు మంజూరు చేసే సహాయ గ్రాంట్లు.

పై వాక్యాల్లో సరైనది ఏది?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి రెండూ 4) ఎ కాదు, బి కాదు

**28.** బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసు మేరకు 'జిల్లా పరిషత్ అధ్యక్షుడి'గా ఎవరు కొనసాగుతారు?

1) జిల్లా కలెక్టర్ 2) జాయింట్ కలెక్టర్

3) డిప్యూటీ కలెక్టర్ 4) జిల్లా సూపరింటెండెంట్

**29.** కింది నిబంధనల్లో దేనికింద షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ప్రతి పంచాయతీలో రిజర్వేషన్ కల్పించారు?

1) 243 (Q) 2) 243 (V) 3) 243 (S) 4) 243 (D)

**30.** భారత రాజ్యాంగంలోని 73వ సవరణ ఆదేశానుసారం ఉన్న అంశాలు ఏవి?

ఎ) పంచాయతీ సభ్యత్వ అనర్హత కోసం నిబంధన

బి) రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం

సి) స్థానిక ప్రభుత్వాల ఎన్నికల సంఘానికి అధికారాన్ని ఇవ్వడం

డి) రాష్ట్ర ప్రణాళికా కమిటీని ఏర్పాటు చేయడం

పై వాటిలో సరైనవి ఏవి?

1) ఎ, బి, డి 2) బి, సి మాత్రమే 3) ఎ, సి మాత్రమే 4) ఎ, బి, సి మాత్రమే

**31.** భారతదేశంలో ఆంగ్ల విద్యను ప్రవేశ పెట్టిన గవర్నర్ జనరల్ ఎవరు?

1) లార్డ్ హేస్టింగ్స్ 2) లార్డ్ బెంటింక్ 3) లార్డ్ కర్జన్ 4) లార్డ్ రిప్పన్

**32.** కిందివాటిలో గాంధీకి సంబంధం లేని ఉద్యమం ఏది?

1) సహాయ నిరాకరణ ఉద్యమం 2) శాసనోల్లంఘన ఉద్యమం

3) హోమ్‌రూల్ ఉద్యమం 4) క్విట్ ఇండియా ఉద్యమం

**33.** భారతదేశంలో రాడికల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపకుడు ఎవరు?

1) సి.ఆర్. దాస్ 2) జయప్రకాష్ నారాయణ

3) ఎం.ఎన్. రాయ్ 4) పి. సుందరయ్య

**34.** ఇండియన్ ముస్లిం లీగ్ ఏ సంవత్సరంలో ఏర్పడింది?

1) 1902 2) 1906 3) 1909 4) 1916

www.eenadupratibha.net

**35.** భారతదేశంలో ఆంగ్లేయులు మొదటి వర్తక స్థావరాన్ని ఎక్కడ స్థాపించారు?

1) బొంబాయి 2) మద్రాస్ 3) హుగ్లీ 4) సూరత్

**36.** పంటల బీమా పథకంలో ఎన్ని పంటలను చేర్చారు?

1) 25 2) 20 3) 30 4) 28

**37.** వ్యవసాయ కార్మికులకు ఉపాధి లభించక ఖాళీగా ఉండే స్థితిని ఏమంటారు?

1) ప్రచ్ఛన్న నిరుద్యోగం 2) చక్రీయ నిరుద్యోగం

3) రుతుసంబంధ నిరుద్యోగం 4) ఏదీకాదు

**38.** S.S.S.O. ప్రకారం అల్ప ఉద్యోగిత అంటే వారానికి ఎన్ని గంటల కంటే తక్కువ పని చేసేవారు?

1) 20 2) 15 3) 30 4) 40

**39.** ఆంధ్రప్రదేశ్‌లో సహకార రంగాల వ్యవస్థీకరణ ఎన్ని అంచెల్లో ఉంది?

1) 3 2) 4 3) 6 4) 5

**40.** సహకార చట్టం ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) వడ్డీ వ్యాపారస్థుల ప్రాబల్యాన్ని పెంచడం 2) రైతులపై వడ్డీ వ్యాపారస్థుల ప్రాబల్యాన్ని తగ్గించడం

3) పరిశ్రమలకు రుణాలివ్వడం 4) వ్యవసాయ పరికరాలను అందించడం

## జవాబులు

1-4; 2-4; 3-4; 4-1; 5-2; 6-3; 7-4; 8-3; 9-4; 10-2; 11-1; 12-4; 13-1; 14-4; 15-4; 16-1; 17-4; 18-2; 19-4; 20-1; 21-1; 22-3; 23-3; 24-2; 25-3; 26-3; 27-3; 28-1; 29-4; 30-2; 31-2; 32-3; 33-3; 34-2; 35-4; 36-4; 37-3; 38-3; 39-1; 40-2.

www.eenadupratibha.net